
ఆంధ్రజ్యోతి
*** రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.38 | సహర్ : 4.40 (శుక్రవారం)
ANDHRAJYOTHY



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.140	203	231
సూర్యాపేట	రూ.150	220	250
నల్లగొండ	రూ.161	233	266

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 | కనిష్ఠం 24.4



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రశ్నించే గొంతును
ఎంపీగా గెలిపించాలి

తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో తొలి హామీ మహిళలకు రూ.2500 అమలు చేయలేదని విమర్శించారు. రూ.2లక్షల రుణమాఫీ, ధాన్యానికి రూ.500బోనస్, రూ.4వేల పింఛన్, రూ.15వేల రైతుబంధు, తులం బంగారం, రూ.4వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5లక్షల బ్యాంకు కార్డు...వీటిలో ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తెలంగాణ ఉన్నంతకాలం, భూమి ఉన్నంతకాలం గులాబీ జెండా ఉంటుందన్నారు.

\- ఆంధ్రజ్యోతి-యాదాద్రి

7

ఆరు గ్యారెంటీలు
అమలవుతాయా ?

వంద అబద్ధాలు, ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తోందని తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జి, బెల్గాం ఎమ్మెల్యే అభయ్ పాటిల్, బీజేపీ శాసనసభ ఫ్లోర్‌లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం విజయ సంకల్ప మహా సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండతోపాటు దేశంలో నాలుగు వందల సీట్లు గెలిచి కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

\- నల్లగొండ



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జి అభయ్‌పాటిల్

ఉమ్మడి జిల్లాకు కొత్త రైల్వేలైన్

- దోర్నకల్-గద్వాల లైన్‌కు మార్గం సుగమం
- త్వరలో పట్టాలెక్కనున్న ప్రాజెక్టు
- సూర్యాపేట, నల్లగొండ జిల్లాల మీదుగా..
- పల్లెలు, తండాల్లో వినబడనున్న రైలు కూత



నల్లగొండ, ఏప్రిల్ 3 : ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా కొత్త రైల్వేలైన్‌కు మార్గం సుగమమైంది. డోర్నకల్ నుంచి గద్వాల వరకు కొత్త రైల్వే ప్రాజెక్టు పట్టాలు ఎక్కనుంది. సూర్యాపేట, నల్లగొండ జిల్లా ప్రజలకు, రైలు ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్‌సీఆర్) శుభ వార్త చెప్పడంతో ప్రతీ ఒక్కరిలో ఉత్సాహం నెలకొంది. త్వరలోనే ఈ రైల్వే నిర్మాణం చేపడితే ఈ రెండు జిల్లాల్లోని పల్లెలు, తండాల్లో రైలు కూతలు వినపడనుంది. సౌత్ సెంట్రల్ రైల్వే గత ఏడాది ఈ ప్రతిపాదనలకు అంగీకరించడంతో డోర్నకల్ - గద్వాల రైలు మార్గానికి సంబంధించి సర్వేతో పాటు ఇతర పనులు చకాచకా జరుగుతున్నాయి. రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన తుది సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందుకు సంబంధించి మోతె మండలంలో సర్వే మార్కింగ్ చేపట్టారు. నూతన రైల్వేమార్గం సర్వే పనులు డోర్నకల్ నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం మీదుగా మోతె మండలం కొత్తగూడెం ప్రాంతంలో జరిగాయి. ఇప్పటికే తుది స్థాన సర్వే(ఫైనల్ లోకేషన్)లో భాగంగా మండలంలోని కొత్తగూడెం, తుమ్మలపల్లి తదితర గ్రామాల వద్ద రహదారి పాసింగ్‌లను సైతం గుర్తించిన సర్వే బృందం మార్కింగ్ కూడా చేసింది. ఈ రైలుమార్గానికి ఎఫ్ఎల్ఎస్ సర్వే కోసం గత సంవత్సరం ఎస్‌సీఆర్ రూ.7.40కోట్లను మంజూరు చేసింది. సుమారు 296 కిలోమీటర్ల పొడవున్న ఈ రైలుమార్గం నిర్మాణానికి రూ.5,330కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. దక్షిణ తెలంగాణలోని కూసుమంచి, పాలేరు, మోతె, సూర్యాపేట, బీమారం, తిప్పర్తి, నల్లగొండ, కనగల్, చండూరు, నాంపల్లి, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి, బూత్‌పూర్ వంటి ప్రధాన ప్రాంతాలను కలుపుతూ ఈ రైలు మార్గం సాగనుంది.

ప్రయాణికులకు పెరగనున్న సేవలు

సికింద్రాబాద్ - విజయవాడ రైల్వేలైన్ ప్రాంతంలో ఈ కొత్తమార్గం సుగమం కావడంతో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు, త్వరితగతిన ప్రయాణం చేసే అవకాశాలు దక్కనున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, సికింద్రాబాద్, విజయవాడ రైలుమార్గాలను అనుసంధానం చేసేలా పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగుళూరు మధ్య రైలు మార్గాలున్నాయి. ఈ రెండింటినీ అనుసంధానం చేసే రైలు మార్గం అవసరాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే గుర్తించింది. ఇప్పటివరకు రైలు మార్గం లేని ప్రాంతాల మీదుగా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించి డోర్నకల్ -గద్వాల రైలు ప్రాజెక్టు తీసుకురావాలని నిర్ణయం తీసుకుని అందుకు అనుగుణంగా ఫైనల్ లోకేషన్ సర్వేను చేపట్టింది. డోర్నకల్ - గద్వాల్ లైన్‌తో ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ వాసులకు ఈ మార్గం ఎంతగానో ఉపయోగపడనుంది. కొత్త రైల్వేమార్గం పనులను ముందుగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుంచి ప్రారంభించి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం మీదుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మోతె మండలంలోని కొత్తగూడెం వరకు చేపడుతారు. డోర్నకల్ - గద్వాల లైన్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల వాసులు డోర్నకల్ నుంచి మొదలుకుని నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ప్రయాణికులు గద్వాల వరకు ప్రయాణించే వీలుంటుంది. ప్రస్తుతం ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కొత్త రైల్వేలైన్ పూర్తయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులకు బెంగుళూరు వెళ్లడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.

- యాసంగి సాగులో అడుగడుగునా ఇక్కట్లే
- ధాన్యం విక్రయానికీ నానా తంటాలు పడుతున్న రైతులు
- సన్నధాన్యం విక్రయాల్లో నైరాశ్యం
- ఆలస్యంగా రంగంలోకి ప్రభుత్వరంగ సంస్థలు
- కేంద్రాలు ప్రారంభమైనా ఊపందుకోని కొనుగోళ్లు
- ఉమ్మడి జిల్లాలో 1.40లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనాలని లక్ష్యం
- చివరి ధాన్యపు గింజవరకు కొంటామంటోన్న యంత్రాంగం

నల్లగొండ జిల్లాకేంద్రం పరిధిలోని అర్జాలబావిలో ధాన్యం ఆరబోస్తున్న రైతులు



విక్రయానికీ ప్రయాసే

ఎండనక, వాననక ఆరుగాలం శ్రమించి పంటను పండిస్తే.. ప్రకృతి వైపరీత్యాల ప్రతాపాన్ని తట్టుకొని.. పంటకోసి.. కుప్పనూర్చి.. మార్కెట్‌కు తెస్తే విక్రయిద్దామంటే అందుబాటు ధరలేక, దళారుల దందాతో రైతుల శ్రమకు ఫలితం లేకుండా పోతోంది. సీజన్ ఆరంభంలో తేమశాతంతో సంబంధం లేకుండానే క్వింటాకు రూ.2800వరకు చెల్లించిన మిల్లర్లు, ధాన్యం రాక పెరిగాక ఉన్నట్లుండి మెలిక పెడుతూ సన్నధాన్యం ధర తగ్గించేశారు.

(ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

యాసంగి సాగులో అడుగడుగునా అన్నదాతలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. పంట సీజన్‌లో నీరందక ఇబ్బందులు పడితే, ఇప్పుడు ధాన్యం విక్రయానికి కళ్లు కాయలు కాసేలా నిరీక్షిస్తున్నారు. వరికోతలు ముగిసి, ప్రైవేట్ వ్యాపారుల కొనుగోళ్లు ఊపందుకున్నా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ఇంకా వేగం పుంజుకోలేదు. కొనుగోళ్ల లక్ష్యం నిర్దేశించడం మొదలుకొని, కేంద్రాల ఏర్పాటు వరకు మందకొడిగా కార్యాచరణ సాగుతుంటే, ఎండలు మండిపోతుండడంతో కేంద్రాల వద్దకు ధాన్యం తెచ్చి కాంటాలకోసం ఎదురుచూస్తున్న రైతులు అవస్థలు పడుతున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇప్పుడిప్పుడే కొనుగోలు కేంద్రాలు మొదలైతే, యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది.

ఆలస్యంగా రంగంలోకి ప్రభుత్వరంగ సంస్థలు

యాసంగిలో ధాన్యం కొనుగోళ్లను ప్రతి యేటా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి నిర్వహిస్తోంది. ఇక్కడ గ్రేడ్ వన్ ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2203, సాధారణ రకానికి క్వింటాకు రూ.2183 ధర లభిస్తుండడంతో రైతులు యాసంగి ధాన్యం ఈ కేంద్రాల వద్ద విక్రయించడానికే మొగ్గు చూపుతున్నారు. మార్చి రెండోవారం నుంచి జరిగే ఈ కేంద్రాల ప్రారంభం ఈ యేడాది ఏప్రిల్ వచ్చినా పూర్తిస్థాయిలో మొదలు కాలేదు. దీర్ఘకాలిక రకాలు, దొడ్డురకాలనే ఈ కేంద్రాలకు రైతులు విక్రయిస్తుండడం, వీటికోతలు ఇప్పుడిప్పుడే పూర్తవుతుండడంతో కేంద్రాల ఏర్పాటు జాప్యమయిందని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో యాసంగిలో 10.41లక్షల ఎకరాల్లో వరిసాగైతే, 18.61 మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉత్పత్తి వస్తుందని అంచనా వేశారు. ఇందులో 11.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 974 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే యాదాద్రి జిల్లాలో ఇప్పటివరకు 80 కేంద్రాలు ప్రారంభించినా కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. రైతులు ధాన్యాన్ని కళ్లాల వద్ద ఆరబెట్టుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో 200 కేంద్రాలు ప్రారంభించినా ఇప్పటివరకు కేవలం 1,398 మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోళ్లు చేశారు. మరోవైపు సూర్యాపేట జిల్లాలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ 253 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా 2,565 మెట్రిక్‌టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారు. మరోవారంలో కొనుగోళ్లు ఊపందుకుంటాయని భావిస్తున్న అధికార యంత్రాంగం, మే రెండోవారం వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతాయని అంచనావేస్తోంది. కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తున్నామని, చెల్లింపుల విషయంలోనూ ఎలాంటి లోటుపాట్లు రాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేస్తున్నామని, రైతుల వద్ద ఉన్న చివరి ధాన్యపు గింజ వరకూ కొనుగోలు చేశామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని కలెక్టర్లు, సివిల్‌సప్లయిస్ అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లా	వరిసాగు(లక్షలఎకరాల్లో)	అంచనా(మెట్రిక్‌టన్నులు)	కొనుగోలులక్ష్యం (మె.ట)	ప్రతిపాదితకేంద్రాలు	ప్రారంభమైనవి	కొన్నధాన్యం(టన్నులు)
నల్లగొండ	4.20	10.00	5.00	370	200	1398
సూర్యాపేట	3.81	3.61	2.40	281	253	2565
యాదాద్రి	2.40	5.00	4.00	323	80	------
మొత్తం	10.41	18.61	111.40	974	533	3963

రైతులకు నిరాశ

జిల్లాలో ఈ సీజన్‌లో సన్నరకం ధాన్యం విక్రయాల్లో రైతులకు నిరాశే మిగిలింది. గిట్టుబాటు ధర వస్తుందనే నమ్మకంతో సన్నరకాలు సాగుచేస్తే, ఆశించిన ధర దక్కలేదు. ఉమ్మడి జిల్లాలో నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ, మూసీ ఆయకట్టులో స్వల్పకాలిక రకాలైన సన్నరకం ధాన్యం సాగయింది. దీంతో ఈ సన్న ధాన్యమంతటినీ మిర్యాలగూడ కేంద్రంగా విస్తరించిన ఆధునిక రైసుమిల్లులకే విక్రయించారు. గతేడాది, అంతకుముందు సీజన్లలో కూడా ఈ ధాన్యానికి క్వింటాకు రూ.2800 నుంచి రూ.3000 వరకు ధర చెల్లించడంతో రైతులు ఈసారి కూడా ధర వస్తుందనే నమ్మకంతో సాగుచేశారు. సీజన్ ఆరంభంలో తేమశాతంతో సంబంధం లేకుండానే క్వింటాకు రూ.2800 వరకు చెల్లించిన మిల్లర్లు, ధాన్యం రాక పెరిగాక ఉన్నట్లుండి తాలు వస్తుందని, తెల్ల బెండ్లు వస్తున్నాయని పేర్కొంటూ ధర తగ్గించేశారు. మద్దతు ధరకంటే కొంత ఎక్కువైనప్పటికీ, ఆశించిన ధర మాత్రం ఇవ్వలేదు. క్వింటాకు రూ.2300 నుంచి రూ.2600లోపే సన్నరకం ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం వస్తుందని అంచనావేయగా, ఇప్పటివరకు సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం విక్రయించగా, మిగిలిన ధాన్యం ఇంకా విక్రయానికి రావాల్సి ఉంది.



నీటి అక్రమ వినియోగానికి పాల్పడకుండా చర్యలు : కలెక్టర్

వేములపల్లి, ఏప్రిల్ 3 : ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ ఎడమకాల్వ ద్వారా విడుదల చేస్తున్న నీటిని అక్రమంగా వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె వేములపల్లి మండల కేంద్రంలోని ఎడమకాల్వ వద్ద నీటి సరఫరాను పరిశీలించి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ నాగేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లా ప్రజలకు తాగునీటిని అందించడంతో పాటు సూర్యాపేట జిల్లాలోని కొన్ని ప్రాంతాలకూ తాగునీటి సరఫరాకు మంగళవారం మధ్యాహ్నం నుంచి నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వేములపల్లి 58వ కిలోమీటర్ వద్ద 3,800 క్యూసెక్కుల నీటి సరఫరా ఉందని, గురువారం వరకు జిల్లా సరిహద్దు 72వ కిలోమీటర్ వద్ద 4,800 క్యూసెక్కులకు చేరుకుంటుందన్నారు. నీటి సరఫరాను ఇలానే కొనసాగితే రెండు రోజుల్లో పాలేరు రిజర్వాయర్‌కు పూర్తి స్థాయిలో నీరు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఆమె వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచందర్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో అధికారులు, మండల అధికారులు ఉన్నారు.



వేములపల్లిలోని సాగర్ ఎడమకాల్వ వద్ద సమీక్ష చేస్తున్న కలెక్టర్ హరిచందన

అనుమానాలను నివృత్తి చేసుకోవాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3: ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా? అని కలెక్టర్ వివిధ పార్టీల ప్రతినిధులను ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అనుమానాలు లేవు అని సమాధానమిచ్చారు. ఎన్నికల నిర్వహణపై అనుమా నాలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోదాంను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి ఈవీఎంలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే శ్రీనివాస్, టీ పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్, పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నియోజకవర్గాల ఏఆ ర్వోలతో పాటు రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



నల్లగొండలో ఎండలో బైక్‌పై..

నిప్పుల కొలిమి

- మండుతున్న ఎండలు
- భానుడి భగభగతో తల్లడిల్లుతున్న జనం
- మూగజీవాలది అదే పరిస్థితి

నల్లగొండ, ఏప్రిల్ 3: గత ఏడాదికి భిన్నంగా ఈ సంవత్సరం మార్చి మొదటివారం నుంచే సూర్యుడి ప్రతాపం చూపిస్తున్నాడు. జనంతో పాటు మూగజీవాలు సైతం తల్లడిల్లిపోతున్నాయి. ఏప్రిల్ ప్రారంభమైన మూడు రోజుల్లో 40డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నెల 1న 40 డిగ్రీలు, 2న 40.5, 3న 40.0 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. ఈ ఎండలు ఇంకా రెండు నెలలకు పైగా ఉంటాయని వాతావరణ నిపుణులు ప్రకటనతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎండలకు వడగాడ్పులు తోడవుతున్నాయి. జూన్‌లో మృగశిర కార్తె వచ్చేనాటికి అడపాదడపా అకాల వర్షాలు కురిస్తేనే కొంతమేర వాతావరణంలో మార్పులు వచ్చే అవకాశాలుంటాయి. వర్షాలు పడకపోతే ఎండలు అధికమయ్యే పరిస్థితులు స్పష్టంగా ఉన్నాయి. ఎండల తీవ్రతకు తాగునీటికి కూడా కటకట ఏర్పడింది. మనుషులతో పాటు మూగజీవాలు సైతం తాగునీటికి తల్లడిల్లే పరిస్థితి వస్తుందా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి తాగునీటి విడుదల కావడంతో ప్రజలు ఊరట చెందుతున్నారు. అధిక ఉష్ణోగ్రతతో నాగార్జునసాగర్‌లో కోతులు తాగునీటి కోసం మినీట్యాంకు ఎక్కి అందులో పడి 30 కోతులు చనిపోవడం ప్రతీ ఒక్కరిని కలిచివేస్తోంది.మూగజీవాలు నీటికోసం ఎంత ఇబ్బంది పడుతున్నాయో ఈ ఘటన అద్దం పడుతోంది. అదేవిధంగా పక్షులు సైతం చెరువులు కుంటల్లో నీరు లేక అల్లాడుతున్నాయి. ఇదిలా ఉంటే చిన్నారులు, వృద్ధులు ఎండలకు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేడిమి తగ్గటం లేదు. దీంతో ప్రజలు ఇంటికే పరిమితమవుతున్నారు. అత్యవసర పనులు ఉన్నవారు మాత్రమే రోడ్లపైకి వచ్చే పరిస్థితి నెలకొంది. పగటిపూట చాలా ప్రాంతాలు కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై జనం లేక వెలవెలబోతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు మంచినీటితో పాటు కూల్‌డ్రింక్‌లను, పండ్ల రసాలు, మజ్జిగను తీసుకుంటున్నారు. తప్పని పరిస్థితుల్లోనే బయటకు వెళ్లాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఎండలోకి వెళ్లేవారు గొడుగులతోపాటు ఇతర ప్రత్యామ్నాయాలు చూసుకోవాలని సూచిస్తున్నారు.

వారం రోజులుగా ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు

తేది	నల్లగొండ	సూర్యాపేట	యాదాద్రి
మార్చి	గరిష్ఠం / కనిష్ఠం		
27	41.6/35.3	40.1/33.5	40.3/34.2
28	42.4/36.5	42.1/36.1	41.8/36.4
29	43.0/37.5	42.2/36.0	42.6/37.3
30	43.1/37.7	43.2/37.6	42.2/36.7
31	42.4/36.5	41.1/34.9	40.8/36.9
		ఏప్రిల్	
1	43.0/37.6	42.2/36.0	42.2/37.7
2	43.5/39.5	42.1/38.5	41.7/37.6

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వినయ్‌కుమార్

మునుగోడు రూరల్, ఏప్రిల్ 3: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్ అన్నారు. బుధవారం చీకటిమామిడి గ్రామంలో మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారుల చేతిలో తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి హుస్సేన్ బాబా, సంఘం అధ్యక్షుడు మక్కెన అప్పారావు, సీఎస్ఐ రాంబాబు, రామ్మూర్తి, మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ జెర్రిపోతుల పద్మ, సీఈవో సోమనబోయిన లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై తక్షణమే స్పందించాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3: సైబర్ నేరాలకు గురైన బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే పోలీస్‌స్టేషన్ల వారీగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్పీ చందనాదీప్తి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశమందిరంలో పోలీస్‌స్టేషన్ల వారీగా నియమించిన సైబర్ వారియర్స్‌కి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డులు అందజేశారు.అనంతరం జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్న తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్‌అయిన డబ్బులు, పోగొట్టుకున్న డబ్బులను బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారి డేటా మొత్తం తమ ఆధీనంలోకి తీసుకొని ఇబ్బందులకు గురిచేస్తుంటారన్నారు. ఇలాంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. ప్రజలు యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దన్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలని లేకుంటే హెల్ప్‌లైన్-1930కు ఫిర్యాదు చేయాలన్నారు.



సైబర్‌టీంకు సిమ్‌కార్డులు అందజేస్తున్న ఎస్పీ చందనాదీప్తి

ప్రభుత్వ భవనాల్లో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించొద్దు

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ భవనాలు, స్థలాల్లో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించవద్దని ఎస్పీ చందనాదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ అతిథి గృహాలు, విశ్రాంతి గృహాలు, ప్రభుత్వ రంగ సంస్థల అతిథి గృహాల్లో ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు నిర్వహించకూడదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని నేడే చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30 | గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25, 1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40 4.25,7.15,7.30,10.20,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల

అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ **11.10am**
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి **10.55am**
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ **1.15pm**
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి **1.15pm**
జె.పి.సినిమాస్ - చందానగర్ **7.15pm**

వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట | అశోక ఎ/సి - తొర్రూర్ | వెంకటేశ్వర - మంచిర్యాల
తిరంధాజ్ - కరీంనగర్ | శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | భువనేశ్వరి ఎ/సి - విజా | రంగ 70ఎంఎం - వనపర్తి
వేణు - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - గజ్వేల్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | పరమేశ్వరి - కొత్తగూడెం
తిరుమల - మహబూబ్‌నగర్ | బృందావన్ 70 - ఆర్మూర్ | భవాని 70 - కొత్తకోట | వెంకటరమణ - జడ్చర్ల
PVN సినిమా - నల్గొండ | నేషనల్ ఎ/సి - కల్వకుర్తి | ప్యారడైజ్ - గోదావరిఖని |

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల

సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి **1.15pm**
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం **7.20pm**
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ **4.30pm**
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి **1.25pm**
జె.పి.సినిమాస్ - చందానగర్ **7.20pm**

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల

From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తార్నాక - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
బికాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
సినీఅర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
సినీఅర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అత్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్ఐ నోవా - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జీపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

ఎస్ఐ - వరంగల్ | గోల్డ్ - మంచిర్యాల | నటరాజ్ - నిజామాబాద్ | శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ | మల్టీప్లెక్స్ - గద్వాల్ | జెఆర్ మాల్ - ఆర్మూర్ | శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం | శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ | తిరుమల - మహబూబ్‌నగర్ | శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్ | రీతా - నిజామాబాద్ | GHR సినిమా - కోదాడ | ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్ | వేణు - నిజామాబాద్ | తిరుమల - సూర్యాపేట | విష్ణురూప - కొత్తగూడెం

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న, గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm | మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
పుష్ప 70ఎంఎం - కాటేదాన్ 6.00pm | 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm | మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm | సుధా - శాలిబండ 7.55pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
సినీఅర్ - ముసారాంబాగ్ 7.55pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అత్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్ఐ నోవా - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఏషియన్ శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శ్రీ షణ్ముఖ - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR బికాస్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | | |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP మరియు మీ అభిమాన థియేటర్లలో

ఇప్పటివరకు ఏ హామీ అమలుకాలేదు

● పదేళ్లలో బీజేపీ దేశ ప్రజలకు చేసిందేమీలేదు ● భూమి ఉన్నంత కాలం గులాబీ జెండా ఉంటుంది ● మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు

యాదాద్రి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరగాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధిష్ఠానం సామాజిక దృక్పథంతో బలహీనవర్గాలకు చెందిన క్యామ మల్లేష్‌ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో తొలి హామీ మహిళలకు రూ.2500 అమలు చేయలేదన్నారు. రూ.2లక్షల రుణమాఫీ, ధాన్యానికి రూ.500ల బోనస్, రూ.4వేల పింఛన్, రూ.15వేల రైతుబంధు, తులం బంగారం, రూ.4వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5లక్షల బ్యాంకుకార్డు వీటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ భువనగిరిలో సభలోనే హామీ ఇచ్చారని, అలాంటి హామీనే ఇవ్వలేదని అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి చెప్పారని విమర్శించారు. కేసీఆర్ మాటంటే మాటేనని మొదటి సారి అధికారంలోకి రాగానే రూ.200పింఛన్‌ను రూ.వెయ్యి చేశారని, మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. వెయ్యి పింఛన్‌ను రూ.2వేలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ మెడలు వంచాలన్నారు. కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి ఆ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి బహిష్కరించబడిన వ్యక్తి అని, అతని తో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని, గ్యాస్, పెట్రల్, ధరలను భారీగా పెంచిందన్నారు. మోదీ నల్లధనం తేలేదని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలివ్వలేదని విమర్శించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడంకాదని, ప్రజలకు చేసిన మేలేంటో బీజేపీ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, భూమి ఉన్నంతకాలం గులాబీ జెండా ఉంటుందని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి, పక్కన హరీశ్‌రావు

కష్టపడదాం.. ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుందాం

కష్టపడి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుందామని మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గొంగిడి సునీత, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని, 11 దఫాలుగా రైతుబంధు జమ చేశామని తెలిపారు. రైతులకు ఉచితంగా 24గంటల విద్యుత్‌తోపాటు రెండు పంటలకు సమృద్ధిగా నీరందిందన్నారు. భువనగిరి ఎంపీగా గెలిపిస్తే తాను నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరిగిందన్నారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీచేసిన వ్యక్తి అని, ఆ పార్టీ నాయకులు అతని అభ్యర్థిత్వాన్ని ఎలా బలపరుస్తారని ప్రశ్నించారు. సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, అంజనేయులు, అమరేందర్ పాల్గొన్నారు.

వాళ్లకే వారంటీ లేదు.. గ్యారెంటీలు అమలవుతాయా?

● హామీలు నెరవేర్చకుండా ఏ మొహంతో ఓట్లు అడుగుతారు ● బీజేపీ శాసనసభపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నల్లగొండ, కనగల్, ఏప్రిల్ 3: వంద అబద్ధాలు.. ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ముందుకొస్తోందని బీజేపీ శాసనసభపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జి, బెల్గాం శాసనసభ్యుడు అభయ్ పాటిల్ అన్నారు. నల్లగొండ పట్టణంలో బుధవారం బీజేపీ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బండారు ప్రసాద్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లతో విజయసంకల్ప మహా సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండతో పాటు దేశంలో 400సీట్లు గెలిచి కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలో మూడు కుటుంబాలు రాజ్యం ఏలుతున్నాయని, వారి కుటుంబ రాజకీయాలను కూకటి వేళ్లతో పెకిలిస్తామన్నారు. ఉద్యమాలకు పురిటి గడ్డగా పేరు గాంచిన నల్లగొండ నుంచే మార్పు మొదలు కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండు పథకాలు మాత్రమే అమలు చేసి మొత్తం అమలు చేసినట్లుగా పత్రికల్లో గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మరోసారి మభ్యపెడుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు, కోకపేట భూముల అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేసిన ఆయన, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన కమీషన్ల కారణంతోనే మౌనంగా ఉన్నారని ఆరోపించారు. 13 వారాల్లో రూ.13వేల కోట్ల అప్పు చేసి, కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని వారు ప్రశ్నించారు. ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వారసత్వ రాజకీయాలను సమాధి చేయాల్సిన అవసరముం దన్నారు. దేశంలో గెలిచే 400 సీట్లలో నల్లగొండ కూడా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తాను బీజేపీలో చేరడం పూర్వ జన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెళ్లి చంద్రశేఖర్, నూకల నర్సింహ్మారెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, పోతెపాక సాంబయ్య, కంకణాల నివేదితారెడ్డి, కేలావత్ లాలూనాయక్, సాధినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ శాసనసభపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కనగల్ మండలంలోని చెర్లగౌరారంలో వరి పొలాన్ని పరిశీలించారు.



నల్లగొండలో మాట్లాడుతున్న బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు మహేశ్వర్‌రెడ్డి

బీజేపీతోనే దేశాభివృద్ధి : బూర

మునుగోడు: కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా మునుగోడులో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రతిపక్షాలు చేసే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భువనగిరి ప్రాంతంలో తన హయాంలోనే అభివృద్ధి దిశగా అడుగులు పడ్డాయన్నారు. అన్నిరంగాలుగా అభివృద్ధి కోసం ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా నియామకమైన మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన పులకరం సైదులుముదిరాజ్‌ను సన్మానించారు.

ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల

సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

భువనగిరి రూరల్, ఏప్రిల్ 3: ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సూర్యనారాయణరెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఆర్థికంగా అవస్థలు పడుతున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని సూర్యనారాయణరెడ్డి తెలిపారు.


సీఎంను కలిసిన సూర్యనారాయణరెడ్డి

గ్రానైట్ అక్రమ తరలింపుపై విచారణ


విచారణ నిర్వహిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు

గుర్రంపోడు, ఏప్రిల్ 3: నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని వట్టికూడు గ్రామంలోని ఏదులబండ నుంచి ధ్వజస్తంభాలకు వాడే గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్థుల ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు బుధవారం విచారణ నిర్వహించారు. గ్రామంలోని ఏదులబండకు వెళ్లి అక్కడ జరుగుతున్న అక్రమ గ్రానైట్‌ను పరిశీలించారు. మాజీ గ్రామ సర్పంచ్ కేసాని యాదగిరిరెడ్డి, గ్రామ కార్యదర్శి నక్క స్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన కత్తి వెంకట్‌రెడ్డితో పాటు మరికొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు రామ్మోహన్‌రావు తెలిపారు.

పదవి పోయాక కేసీఆర్‌కు కరువు గుర్తొచ్చిందా?

దేవరకొండ, ఏప్రిల్ 3 : 'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పదవి పోయాక నల్లగొండ జిల్లాలో కరువు గుర్తుకు వచ్చిందా.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్ఎల్‌బీసీ, డిండి, నక్కలగండి ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదు' అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్, తాగునీటి సమస్యలపై కేసీఆర్, కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ దిగజారుడు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పూర్తిచేస్తే దేవరకొండ ప్రాంతంలో ఇప్పుడు తాగునీటి సమస్య ఉండేదికాదన్నారు. అందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుచుకుంటుందని, నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి 5లక్షలకుపైగా మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో అధికారుల స్వేచ్ఛను హరించారన్నారు. రైతుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని అమలు చేయలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడిలేకుండా అన్ని చర్యలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, శ్రీశైలంయాదవ్, లక్ష్మీలచ్చిరాంనాయక్, హరికృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

పంట నష్టపరిహారం చెల్లించాలి : జూలకంటి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 3: పంటలు ఎండిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం లేదని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ యాసంగి నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500ల బోనస్ ఇవ్వాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు కూడా చెల్లించాలన్నారు. కొన్నిచోట్ల మిల్లర్లు తగిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదన్నారు. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వరితో పాటు పండ్ల తోటలు కూడా ఎండిపోతున్నాయని చెప్పారు. రెవిన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల సంబంధిత అధికారులతో టీంలు ఏర్పాటు చేసి ఎండిపోయిన పండ్ల తోటలను అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సీహెచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నాటకరంగాన్ని ప్రోత్సహించాలి

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 3: ప్రజల్లో మానవతా విలువలు, ఆధ్యాత్మికచింతన, జీవనశైలి తదితర అంశాలపై అనాదిగా అవగాహన కల్పిస్తూ ప్రజాధారణ పొందుతున్న నాటకరంగాన్ని ప్రభుత్వం మరింతగా ప్రోత్సహించాలని అష్టావధాని కాటేపల్లి లక్ష్మీనర్సింహమూర్తి, రంగస్థల సీనియర్ నటుడు గుంటి పిచ్చయ్య అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మినీరవీంద్రభారతిలో జరుగుతున్న పద్య, పౌరాణిక సాంఘిన నాటకాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర భాషాసాంస్కృతికశాఖ, జాతీయస్థాయి నాటక పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. నాటక రంగంపై పెంచుకున్న మక్కువతో కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వర్తమాన పరిస్థితుల్లో రంగస్థలం నాటకాలను ప్రజలు ఆదరించడం కళాకారులకు సంతృప్తినిస్తుందన్నారు. ప్రేక్షకుల ఆదారాభిమానాలు దక్కినప్పుడే కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు పోటీపడి తాము ఎంచుకున్న పాత్రలో నటించి జీవిస్తారని అన్నారు. కాగా బుధవారం శ్రీస్వామిఅయ్యప్ప, మాధవవర్మ పద్యనాటకాలు, శిథిల జీవితం సాంఘిక నాటకాలు ఆకట్టుకున్నాయి. నాటక ప్రదర్శనలు గురువారం చివరిదశకు చేరుతాయని నాటకమండలి కార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ తెలిపారు.

ఎంతో వ్యయప్రయాసాలతో కూడిన నాటకోత్సవాలను నిర్వహించేందుకు దాతలు అందించిన చేయూత అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, చంద్రశేఖర్‌రావు, జానకిరామశర్మ, ఇనాయతుల్లా, శ్రీనివాసశర్మ, ఉపేందర్, జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శ్రీస్వామి అయ్యప్ప పద్యనాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

బీజేపీకి మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ రాజీనామా

మిర్యాలగూడ, ఏప్రిల్ 3: బీజేపీ మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ బాణావత్ రతన్ సింగ్‌నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి వాట్సప్ ద్వారా రాజీనామా లేఖ పంపినట్లు తెలిపారు. పార్టీలో కొందరి ఆధిపత్య ధోరణి, పనితీరు నచ్చకనే పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓడిపోతామని పార్టీ అభ్యర్థి ముందే అస్త్ర సన్యాసం చేయడం బాధాకరమన్నారు. పార్టీ సమకూర్చిన వనరులను కూడా పూర్తిగా వినియోగించుకోక పోవడం, పార్టీ కార్యకర్తల మనోభావాలకు విలువ ఇవ్వకపోవడంతో ఆశించిన ఓట్లు పార్టీకి పడలేదని పేర్కొన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నాయకుడు, నియోజకవర్గ ప్రభారి మరి కొందరు నేతలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ పదవికి రాజీనామా చేసి సాధారణ కార్యకర్తగా ఉంటానని తెలిపారు.


రతన్‌సింగ్‌నాయక్





దేవాలయాలే లక్ష్యంగా దొంగతనాలు

● ఘరానా దొంగ అరెస్టు ● పలు దేవాలయాల్లో బంగారు, వెండి ఆభరణాలు అపహరణ


నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3: గతంలో దొంగతనాలకు పాల్పడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాడు. అయినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. తిరిగి ప్రసిద్ధ దేవాలయాలను టార్గెట్ రాత్రి సమయంలో దొంగతనాలు చేసేవాడు. నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో కొద్ది రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడితో పాటు అతడి నుంచి సొత్తు కొనుగోలు చేసిన మరో వ్యక్తిని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3.50లక్షల విలువ చేసే 3.462 కేజీల వెండి, నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.41వేల నగదు, బైక్, ఇనుపరాడ్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ చందనాదీప్తి వివరాలు వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతానికి చెందిన ఖమ్మంపాటి బుచ్చయ్య స్థానిక ఐకాన్ ఆస్పత్రిలో వాచ్‌మన్‌గా పనిచేస్తుండేవాడు. అతనిపై గతంలో 2015 నల్లగొండ టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎనిమిది దొంగతనాల కేసులు నమోదు కావడంతో అప్పట్లో జైలుకు వెళ్లాడు. 2018 నవంబరులో జైలు బయటకు వచ్చాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్నాడు. తర్వాత తనలోని నేర ప్రవృత్తిని తిరిగి ప్రారంభించాడు. ప్రసిద్ధ దేవాలయాలను టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. అందులో భాగంగా చండూరు మండలంలోని సంతాన సుబ్రమణ్య స్వామి దేవాలయం, ఉడుతలపల్లీ గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయం, తెరాట్‌పల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీగాంధే చేన్నకేశ్వర స్వామి గుడి, మునుగోడులో కనకదుర్గమ్మ గుడి, నల్లగొండ టౌన్‌లో గంధ వారిగూడెంలో గల కనక దుర్గమ్మ గుడి, కతాల్‌గూడలోని ఆంజనేయ స్వామిదేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఆయా దేవాలయాల్లో మొత్తం 3.462 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించాడు. దొంగిలించిన ఆభరణాల్లో కొన్నింటిని గొల్లగూడ ప్రాంతానికి చెందిని స్వర్ణకారుడు కూరెళ్ల సత్యనారాయణకు విక్రయించాడు. మరికొన్నింటిని ఇంట్లోనే దాచిపెట్టాడు. బుధవారం చండూరు ఎస్ఐ తన సిబ్బందితో కస్తాల ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అటు వస్తున్న బుచ్చయ్యను అనుమానంతో ఆపారు. అతని వద్ద స్వామివారి ఆభరణాలు లభించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దొంగలించిన ఆభరణాలను కొనుగోలు చేసిన సత్యనారాయణను అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ఉన్న ఆభరణాలతో పాటు బుచ్చయ్య ఇంట్లో ఆభరణాలను, రూ.41 వేల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభకనబర్చిన డీఎస్పీ కె. శివరాంరెడ్డి, చండూరు సీఐ వెంకటయ్య, సీసీఎస్ సీఐ మహాలక్ష్మయ్య, ఎస్ఐ సురేష్, ఐటీకోర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



స్వాధీనం చేసుకున్న ఆభరణాలను పరిశీలిస్తున్న ఎస్పీ చందనాదీప్తి

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

నాగార్జునసాగర్, కట్టంగూరు, ఏప్రిల్ 3: వేర్వేరు కారణాలతో నల్లగొండ జిల్లాలో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీకి చెందిన బొల్లెపల్లి హరీష్‌రాజ్(23) శనివారం తెల్లవారు జామున ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు అతనిని స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషయమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. హరీష్‌రాజ్ తండ్రి కూడా ఐదు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఉంటోంది. హరీష్‌రాజ్ ఒక్కడే సాగర్‌లో ఉంటాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్ తెలిపారు.


హరీష్‌రాజు (ఫైల్)

పని చేయాలని తల్లి మందలించిందని..

కట్టంగూరు మండలంలోని కురమర్తి గ్రామానికి చెందిన గుండెగోని హరిబాబు(27) కొంతకాలంగా తాగుడుకు బానిసై ఏమి పనీ చేయకుండా తిరుగుతున్నాడు. దీంతో ఏదైనా పని చేసుకుని బతకాలని అతని తల్లి లక్ష్మమ్మ మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన హరిబాబు 2వ తేదీన రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మండంలోని చెరువు అన్నారం గ్రామ శివారులోని పొలాల్లో ఉన్న స్థూపానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు మృతదేహాన్ని చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. హరిబాబు తమ్ముడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ అఫ్జల్ తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

హత్య కేసులో మహిళ అరెస్ట్

భువనగిరి రూరల్, ఏప్రిల్ 3: హత్య కేసులో ఓ మహిళను బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ తరలించారు. భువనగిరి రూరల్ ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 19వ తేదీన మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన మేడబోయిన సత్తయ్య అతని భార్య వీరమణి, కుమారులు బాల మల్లేష్, గోపి కృష్ణలు కర్రలు, కొడవలితో దాడి చేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన పద్మారెడ్డి చికిత్స పొందుతూ మార్చి 31న మృతిచెందాడు. దాడికి పాల్పడిన తండ్రి సత్తయ్య, కుమారుడు బాల మల్లేష్, గోపి కృష్ణలను ఈ నెల 26న అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేయగా ప్రస్తుతం 4వ ముద్దాయి అయిన వీరమణి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 3: రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొని మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంపోడు మండలం శాఖాజిపురం గ్రామానికి చెందిన శిరబోయిన లచ్చయ్య(65) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న లచ్చయ్య మంగళవారం ఆయుర్వేద మాత్రల కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా దర్శికి వెళ్లాడు. తిరిగి అదే రోజు తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యలో ఆర్టీసి బస్సు డ్రైవర్ కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలోని ఓ దాబా వద్ద భోజనం కోసం బస్సు ఆపాడు. ఈ క్రమంలో మూత్ర విసర్జన కోసం బస్సు దిగిన లచ్చయ్య రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి బొగ్గు లోడుతో జడ్చర్లకు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో లచ్చయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. లచ్చయ్యకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.


శిరబోయిన లచ్చయ్య(ఫైల్)

దండెంపై దుస్తులు ఆరేయబోయి..

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 3: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని నేనావత్‌తండలో మంగళవారం జరిగింది. గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. నేనావత్‌తండాకు చెందిన నేనావత్ రవీందర్(24) సాయంత్రం స్నానం చేసి తన దుస్తులను ఇంటి ఎదుట ఉన్న దండెం పైన ఆరవేస్తుండగా ఆ తీగకు విద్యుత్ సరఫరా అయి విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. రవీందర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

బ్యాగ్ లాక్కెళ్లిన దొంగకు దేహశుద్ధి

చౌటుప్పల్ రూరల్ ఏప్రిల్ 3: మహిళ నుంచి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్లిన దొంగను స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుపల్ పట్టణంలో బుధవారం జరిగింది. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన బిట్టు చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారిగడ్డ ప్రభుత్వాసుపత్రికి వెళ్తున్న మహిళ నుంచి హ్యాండ్ బ్యాగును లాక్కెళ్లడానికి ప్రయత్నించాడు. బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు దొంగను అడ్డగించి పట్టుకున్నారు. అతనికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వచ్చే ఉగాది నాటికి బ్రాహ్మణభవన్ పూర్తిచేయిస్తా

● ఉగాది పంచాంగ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఏప్రిల్ 3: వచ్చే ఉగాది నాటికి దేవరకొండలో బ్రాహ్మణభవన్ పూర్తి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హామీ ఇచ్చారు. దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బ్రాహ్మణసంఘం ఆ ధ్వర్యంలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. బ్రాహ్మణుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం బ్రాహ్మణులు, వేదపండితులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణసంఘం గౌరవ అధ్యక్షుడు సుర భి సత్యనారాయణ, అధ్యక్షుడు భాస్కరశర్మ, శ్రీనివాస్‌శర్మ, నాయకులు రవిప్రసా ద్‌శర్మ, వైద్యుల కృష్ణమూర్తి, సతీష్‌శర్మ, వంశీశర్మ, భిక్షపతిశర్మ, ప్రభాకర్, కిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్



పార్టీలో చేరిన వంగమర్తి నాయకులతో ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, ఏప్రిల్ 3: కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని వంగమర్తి, జాలోనిగూడెం, మనిమద్దె గ్రామాల నుంచి సుమారు 150మంది బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బండమీది రమేష్, జానీ, సతీష్, మహేష్, శ్రీనివాస్, అశోక్, దొంతూరి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఓటు హక్కు వజ్రాయుధం



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతున్న నాయకులు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 3: భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర నాయకుడు పురుషోత్తం అన్నారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ సూచన మేరకు రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న మహబూబ్‌నగర్‌లో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర బుధవారం కొండమల్లేపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రైవేటురంగంలో రిజర్వేషన్లు అమలుచేయడం లేదని, అసంఘటిత కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఎన్ఆర్‌సీ, సీఏఏ పేరుతో దేశ పౌరుల్లో అభద్రతాభావాన్ని పెంచారని అన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్ర పునాదులు ధ్వంసమవుతున్నాయని ఆరోపించారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే రాజ్యాంగ రక్షణయాత్ర ముగింపు సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి సైదులు, నాయకులు యేకుల సురేష్ మేడ సైదులు, పెరుమాళ్ల హరి, చలిచీమల పర్వతాలు, రెడ్డిమళ్ల శ్రీను, రెడ్డిమళ్ల రవి, నూనె ప్రసన్న, సంజీవ, జాగటి శ్రీను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంతో ఉజ్వల భవిష్యత్తు



సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రమేష్

మిర్యాలగూడ అర్బన్, మార్చి 3: రసాయనశాస్త్రంపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేష్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కెమిస్ట్రీకి మంచి ప్రాధాన్యత ఉందన్నారు. రసాయన శాస్త్రంలో సరికొత్త ఆవిష్కరణ కోసం తపన పడుతున్న విద్యార్థులు ఈ సబ్జెక్టుపై పట్టు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. కొత్త ఆలోచనలకు ప్రయోగాలు తోడైతే నూతన ఆవిష్కరణలు సాధ్యపడుతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ్య, అధ్యాపకులు శ్రీనివాసచారి, జ్యోతి, స్వా మి, బాలకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించిన శివాజీ

గట్టుప్పల్, ఏప్రిల్ 3: ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందించిన ఆనాటి రాజుల్లో ఛత్రపతి శివాజీ ప్రథమస్థానంలో ఉం టారని ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం అన్నారు. ఛత్రపతి శివాజీ మహా రాజ్ వర్ధంతి సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల తేరట్‌పల్లిలో ఉపాధ్యాయు డు లచ్చిరాం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవితచరిత్ర గురిం చి విద్యార్థులకు వివరించారు. లౌకికవాదంతో నిస్వార్థంగా సేవచేసి ఛత్రపతి బి రుదును పొందారని కొనియాడారు.

ధాన్యం చోరీతో రైతుల ఆందోళన



బాధిత రైతు ధాన్యం రాశిని పరిశీలిస్తున్న తోటి రైతులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 3: రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని గుర్తు తెలియని దుండగులు చోరీ చేస్తున్నారు. నార్కట్‌పల్లి మండలంలో ధాన్యం వరుస దొంగతనాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం దొంగతనం చేయడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది తామెప్పుడూ చూడలేదని పేర్కొంటున్నారు. నార్కట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి గాయం నరేందర్‌రెడ్డి అనే రైతుకు చెందిన సుమారు 10 క్వింటాళ్ల ధాన్యం గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జరిగి మూడు రోజులు గడవక ముందే తాజాగా అమ్మనబోలులో కూడా ఇలాంటి ఘటనే పునరావృతమైంది. అమ్మనబోలు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నల్ల పిచ్చిరెడ్డి అనే రైతు తన పొలంలో వరి కోసి ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రానికి మంగళవారం సాయంత్రం తీసుకువచ్చి కుప్పలు పోశాడు. బుధవారం వెళ్లి చూసేసరికి తన కుప్ప నుంచి సుమారు 25 క్వింటాళ్ల ధాన్యం ఎత్తుకుపోయినట్లు గుర్తించాడు. కుప్ప వద్ద టాటా ఏసీ వాహనానికి చెందిన టైర్ల గుర్తులు పడ్డాయని పేర్కొన్నాడు. అందులోనే ఎత్తుకెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని వాపోయాడు. ఒకటీ రెండు రోజులంటే కాపలా ఉంటాం కానీ ఎప్పుడు కొంటారో తెలియని పరిస్థితుల్లో కుప్పల వద్ద రాత్రిళ్లు కాపలా ఉండలేమని వాపోతున్నారు.

'పది' మూల్యాంకనం ప్రారంభం

నల్లగొండ, ఏప్రిల్ 3: జిల్లాలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం నాడు ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఇతర జిల్లాలకు చెందిన పదో తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 11వ తేదీ నాటికి జిల్లాకు కేటాయించిన 2 లక్షలకు పైగా జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తారు. మొదటి రోజు మూల్యాంకనం కోసం కేటాయించిన ఉపాధ్యాయులు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, స్పెషల్ అసిస్టెంట్లు మూల్యాంకనం కేంద్రానికి హాజరై జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. మధ్యాహ్నం నుంచి మూల్యాంకనం చేపట్టగా గురువారం నుంచి పూర్తిస్థాయిలో ప్రక్రియ కొనసాగనుంది. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల క్యాంపు అధికారిగా డీఈవో బొల్లారం భిక్షపతి పర్యవేక్షిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో గిట్టుబాటు ధర



మునుగోడు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్

శాలిగౌరారం, త్రిపురారం, మర్రిగూడ, నకిరేకల్, మునుగోడు రూరల్, గుర్రంపోడు, ఏప్రిల్ 3: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులను గుర్తించేందుకు ఐరీష్ కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా లిఫ్ట్ చేయాలన్నారు.

● శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం డి.మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం జానకి, మార్కెటింగ్ సీఆర్పీ శాంత, సీసీ బాలు, వీబీకే గీత, ఇంద్రకంటి పద్మ, రైతులు పాల్గొన్నారు.

● త్రిపురారం మండలంలోని అప్పలమ్మగూడెం, బొర్రాయిపాలెం, అల్వాల్‌పాడ్, త్రిపురారం, గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను వెలుగు ఏపీఎం అశోక్‌కుమార్ ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యప్రభ, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడ మండలంలోని శివన్నగూడ వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో శివన్నగూడ, ఖుదాబక్ష్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో మనోహర్‌రావు, మధు, గ్రామ కార్యదర్శులు, రైతులు ఉన్నారు.

● నకిరేకల్ మండలంలోని నోముల, వల్లభాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఏ డీపీఎం మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కొనుగోళ్ల విషయంలో రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పి. నరహరి, వెలుగు సీసీ కొండ మట్టయ్య, సీనియర్ సీఆర్‌పీ శాంత, వీవోఏలు సంధ్యారాణి, స్రవంతి, తారకమ్మ, రాములమ్మ, కొండ విజయ తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం: ఆకారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం మోహన్‌రెడ్డి



నకిరేకల్: నోముల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం మోహన్‌రెడ్డి

● మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో హస్సేన్‌బాబా, సంఘం అధ్యక్షుడు మక్కెన అప్పారావు, సీఎస్‌ఐ రాంబాబు, రామ్మూర్తి, మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ జెర్రిపోతుల పద్మ, సీఈవో లక్ష్మణ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

● గుర్రంపోడు మండలంలోని చామలేడు, తాందారుపల్లి, పాల్వాయి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏవో కంచర్ల మాధవరెడ్డి, ఎస్‌ఐ శివప్రసాద్, ఐకేపీ ఏపీఎం ఊరుపక్క యాదయ్య ప్రారంభించారు. కా ర్యక్రమంలో గుండెబోయిన కిరణ్, సీసీలు రాజజేశ్వరి, శేఖర్, వీవోఏ సైదమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు షమీనా తదితరులు పాల్గొన్నారు.

దొండ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దఅడిశర్లపల్లిలో రైతులతో మాట్లాడుతున్న డీఏవో శ్రవణ్‌కుమార్

● జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 3: రైతులు దొండ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కోరారు. పీఏపల్లి మండలంలోని కోనమేకలవారిగూడెం స్టేజీ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన దొండ మార్కెట్‌ను ఆయన పరిశీలించారు. 2018లో రూ.45లక్షలతో దొండ మార్కెట్‌ను నిర్మించారు. కానీ వ్యాపారులు అక్కడ కొనుగోలు చేయకపోవడంతో అప్పటినుంచి మార్కెట్ నిరుపయోగంగా ఉంది. దీంతో రైతుల విజ్ఞప్తి మేరకు అన్ని వసతులు కలిగిన మార్కెట్‌ను ఎందుకు నిరూపయోగంగా ఉంచారని, వెంటనే కోనమేకలవారిగూడెం వద్ద దొండ మార్కెట్‌ను ప్రా రంభించాలని కలెక్టర్ హరిచందన వ్యవసాయ అధికారులకు ఆ దేశాలు జారీ చేశారు. హుటాహుటిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, జిల్లా మార్కెట్ అధికారి శ్రీకాంత్, ఏడీఏ లక్ష్మి మార్కెట్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వెంటనే మార్కెట్‌కు అవసరమయ్యే వనరులు సమకూర్చుతామని రైతులు ఈ దొండ మా ర్కెట్‌ను సద్వినియోగం చేసుకుని క్రయవిక్రయాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ అధికారి ప్రవీణ్, ఏఈవో రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సరిపడా ఎరువులు, విత్తనాలు

కొండమల్లేపల్లి: రాబోయే వానాకాలానికి సంబంధించి రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం, మన గ్రోమోర్ కేంద్రాలతో పాటు పలు ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులను ఈ-పాస్ యంత్రాల ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. అనంతరం ఆయా కేంద్రాల్లో ఎరువుల స్టాక్ వివరాలు, గోదాముల్లో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏడీఏ ఆర్.శ్రీలక్ష్మి, ఏవో ఎస్.వెంకన్న ఉన్నారు.

రాజకీయ కక్ష సాధింపులు సరికాదు : బీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

హాలియా, ఏప్రిల్ 3: కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌పై రాజకీయ కక్ష సాధింపులు సరికాదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. హాలియాలోని మాజీ ఎమ్మెల్యే భగత్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని సాగర్ హిల్‌కాలనీలో మాజీ ఎమ్మెల్యే భగత్‌కు కేటాయించిన క్వార్టర్‌లో సామగ్రిని బయటకు తీసి అక్రమంగా సీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, సీఎల్‌పీ మాజీ నేత జానారెడ్డి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నట్లు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో సాగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి భయభ్రాంతులకు గురిచేసేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు నోముల కుటుంబానికి అండగా ఉంటారని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్షపూరిత రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, తాటి సత్యపాల్, మార్కెట్ మాజీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కామెర్ల జానయ్య, నాయకులు నల్లగొండ సుధాకర్, చాపల సైదులు, ఆడెపు రామలింగయ్య, మెరుగు రామలింగయ్య, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మిశెట్టి ఆంజనేయులు, శ్రీను, పెద్దులు, కిషన్ నాయక్, కొండలు, మధు, మల్లికార్జున్, జానకిరాములు, అంజయ్య, కనకరాజు, కొండల్, సాయన్న, బాలు, గోపి, రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చైతన్య విప్లవస్ఫూర్తి దొడ్డి కొమరయ్య



దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమరయ్య అని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సర్నాల వెంకయ్య, డివిజన్ అధ్యక్షుడు గుడిపాడి కోటయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా యాదవ సంఘం భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి దొరలు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరులో తొలి అమరుడు కొమరయ్య అని పేర్కొన్నారు. ఆయన చైతన్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాల ప్రజలు సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు పసుల కాశయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, నాయకులు డొంకల వెంకటేశ్వర్లు, కోటయ్య, జానపాటి శ్రీనివాస్, దారం నాగరాజు, చిర్ర మల్లయ్య, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● **మునుగోడు:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతిని మునుగోడు సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన త్యాగాలను స్మరిస్తూ జేజేలు పలికారు. ఆయన ఆశయసాధన కోసం అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, డోల్ దెబ్బ రాష్ట్ర నాయకుడు మాల్గా యాదన్న, బండారు శంకర్, ఆంజనేయులు, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాసగృహాలపై అవగాహన రాహిత్యం



సాగర్‌లో మాట్లాడుతున్న కర్నాటి లింగారెడ్డి

నాగార్జునసాగర్ ఏప్రిల్ 3: సాగర్ కాలనీ నివాసగృహాలపై అవగాహన రాహిత్యంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతున్నారని మాజీ జడ్పీ వైస్‌చైర్మన్, టీపీసీసీ సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి అన్నారు. సాగర్‌హిల్ కాలనీలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వాటర్స్ ఈఈ 19 ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కావటంతో ఓడిన తర్వాత కూడా భగత్ ఖాళీ చేయలేదని అన్నారు. దీంతో మంగళవారం సాయంత్రం ఎన్నెస్పీ అధికారులు బలవంతంగా ఖాళీ చేసారని అన్నారు. భగత్ ఓటమి పాలవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. క్వాటర్ ఖాళీ చేయించటంలో ఎటువంటి దురుద్దేశం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రమే క్యాంపు కార్యాలయంలో ఉండాలని అన్నారు. మాజీ మంత్రి జానారెడ్డి, కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డికి వ్యక్తిగతంగా క్వాటర్స్ కేటాయించారని అవి తమ తమ పేర్లపై జీవో నెంబర్ 59లో రిజిస్ట్రేషన్ కూడా అయ్యాయని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, పబ్బుగిరి, పగడాల నాగరాజు, మోహన్‌నాయక్, రామకృష్ణ, విక్రమ్, శ్రీను, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



మాడ్గులపల్లి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న దేవరకొండ మునిసిపల్ చైర్మన్ నర్సింహ

మాడ్గులపల్లి, కొండమల్లేపల్లి ఏప్రిల్ 3: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మాడ్గులపల్లి, కొండమల్లేపల్లి మండలాల్లో బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు నిష్ఠగా ఉపవాసం ఉంటారని అన్నారు. ఇఫ్తార్‌లు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

● మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జాఫర్, జానీ, షబ్బీర్, సర్దార్, సయ్యద్, బాబా, హైమత్, సత్యనారాయణశర్మ, నకిరేకంటి శ్రీను, నూకపంగ రామస్వామి, నూకపంగ జానయ్య, నగేష్, రాబర్ట్, సోములు, రియాజ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జడ్పీటీసీ తనయుడు పస్నూరి యుగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, నాయకులు వడ్త్య దేవేందర్‌నాయక్, శిరందాసు కృష్ణయ్య, మాడ్గుల యాదగిరి, వస్కుల కాశయ్య, బూడిద మల్లేశ్‌యాదవ్, బొడ్డుపల్లి శంకర్, నజీర్‌మౌలానా, గౌస్, నిరంన్, సుకూర్, ముజీబ్, ఖాదర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

మాదిగల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

గట్టుప్పల్, ఏప్రిల్ 3: మాదిగల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పందుల అశోక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెనుకబాటుకు గురైన మాదిగల అభ్యున్నతి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు దండు యాదయ్య, పోలే వెంకటేశ్వర్లు, సింగపంగ నర్సింహ, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3: యాదవ సంఘం భవనం మరమ్మతుల కోసం చిట్యాల మండలం వెలిమినేడులో ఏర్పాటు చేసిన శిలాఫలాకాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు బైకాని నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం భవనం మరమ్మతుల కోసం గతేడాది అక్టోబరులో అప్పటి ఎమ్మెల్యే లింగయ్య శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆ శిలాఫలకాన్ని బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం మారితే శిలాఫలకాలను ధ్వంసం చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం లింగస్వామి, దాసరి ఐలయ్య, బైకాని నర్సింహ, ఆవుల నాగరాజు, ఏర్పుల శ్రీశైలం, శ్రీశైలం, స్వామి, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నిక

వేములపల్లి, ఏప్రిల్ 3: మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఉమామహేశ్వర ఆలయ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆలయ చైర్మన్‌గా బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దూపాటి శ్రీను, కోశాధికారి వనం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షులు మజ్జిగపు రాంరెడ్డి, సభ్యులుగా పెదమాం వెంకన్న, పల్లా సైదులు, సైదిరెడ్డి, పల్లా వెంకటయ్య, పవన్, ఆర్. వెంకన్న, రాములు ఎన్నుకున్నారు. సమావేశంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు తగవు

శాలిగౌరారం, ఏప్రిల్ 3: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రాహుల్‌గాంధీ సంతకం ఫోర్జరీ చేశారని మాజీమంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు ఆరోపించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు మారోజు ఉదయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఏదో ఒక రకంగా బురద చల్లి ఆయన్ను అప్రతిష్టపాలు చేయడానికి హరీష్‌రావు, కిషోర్‌కుమార్‌లు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.

బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్‌గా సైదులు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 3: బీజేవైఎం సాగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మండలానికి చెందిన కడియం సైదులు ఎన్నికయ్యారు. బుధవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

పాశం గోపాల్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ

గుర్రంపోడు, ఏప్రిల్ 3: మండలంలోని పాశంవారిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోపాల్‌రెడ్డిని ఆయన పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పెద్దవూర మండల బీఆర్ఎస్ నాయకుడు చెన్ను సుందర్‌రెడ్డి ఉన్నారు.

మద్యం పట్టివేత

మిర్యాలగూడ అర్బన్, మార్చి 3: ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన తనిఖీల్లో గుంటూరు జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను బుధవారం రైల్వే పోలీసులు సీజ్ చేశారు. మిర్యాలగూడ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న 17645 నెంబర్ గల రైలులో జీఆర్‌పీ సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ ప్రవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిపిన తనిఖీల్లో 15 మద్యం ఫుల్‌బాటిళ్లు ఉంచిన బ్యాగును గుర్తించారు. తనిఖీల్లో పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేసి స్థానిక ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు. తమ తనిఖీల్లో పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.13వేల వరకు ఉంటుందన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం

త్రిపురారం ఏప్రిల్ 3: విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాలీ దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని బాబుసాయిపేట రహదారిలో బుధవారం చోటుచేసుకుంది. తిరుమలగిరి(సాగర్) మండలం నెల్లికల్ గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి గజాలాపురం నుంచి గడ్డిని ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్నాడు. బాబుసాయిపేట వద్ద విద్యుత్ తీగలు తగిలి గడ్డికి నిప్పంటుకుంది. ట్రాలీకి కూడా నిప్పంటుకోవడంతో ట్రాక్టర్‌ను ట్రాలీ నుంచి తొలగించారు. దీంతో గడ్డి ట్రాలీ పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు మోహన్‌రెడ్డి వాపోయాడు.

మాల్, చింతపల్లిలో పోలీసుల విస్తృత తనిఖీలు

దేవరకొండ, ఏప్రిల్ 3: చింతపల్లి, మాల్ పట్టణాల్లో పోలీసులు బుధవారం చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. చింతపల్లి ఎస్‌ఐ యాదయ్య ఆధ్వర్యంలో చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చింతపల్లి, గొడుకొండ్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు చింతపల్లి ఎస్‌ఐ యాదయ్య తెలిపారు.